క్లుప్తంగా

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి



మాట్లాడుతున్న అదనపు ఎస్పీ వెంకటరాముడు

కొండాపురం : ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అదనపు ఎస్పీ జి.వెంకటరాముడు పేర్కొన్నారు. శనివారం కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పి.అనంతపురం కొండాపురం, పొట్టిపాడు, చౌటిపల్లె, టి.కోడూరు, సిరిగేపల్లె, ఏటూరు, కె.సుగుమంచిపల్లె తదితర సమస్యాత్మక గ్రామాల్లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వేసే విధంగా వారిలో ఉన్న భయాందోళనను పోగొట్టేందుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జమ్మలమడుగు ప్రొహిబిషనరీ డీఎస్పీ శ్రీకాంత్, కొండాపురం సీఐ వేణుగోపాల్, ఎస్ఐలు జె.చంద్రశేఖర్, యోగీంద్ర, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న అధికారులు

రాజుపాళెం : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ప్రొద్దుటూరు–ఆళ్లగడ్డ ప్రధాన రహదారిలో రాజుపాళెం మండలం పలు గ్రామాల పరిధిలో తిరుగుతున్న కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలను ఆపి తనిఖీ చేస్తున్నారు. కార్యక్రమంలో టీం లీడర్ నూర్ బాషా, కానిస్టేబుల్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి ఇంటికీ పథకాలు

● జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



మైలవరం మండలం రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి. చిత్రంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : వైఎస్సార్‌సీపీ పాలనలో దాదాపుగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మైలవరం మండలంలోని వేపరాల, దొమ్మరనంద్యాల, మోరగుడి గ్రామాలలో కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను 99 శాతం అమలుపరచి తిరిగి ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం హయాంలో కేవలం వారి కార్యకర్తలకే మంజూరు అయ్యేవని విమర్శించారు. అనంతరం ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ చేనేతలను గుర్తించిన ప్రభుత్వం వైఎస్సార్ సీపీనేనని తెలిపారు. మగ్గం కలిగిన ప్రతి నేతన్నకు ఏడాదికి రూ. 24 వేలు లబ్ధిదారుల ఖాతాల్లో వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

చంద్రబాబు హామీలకు మోసపోవద్దు

కొండాపురం : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు హామీలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చవ్వానాగాయపల్లె, యనమలచింతల, కోనవారిపల్లె గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో ఎన్‌డీఏ కూటమితో జతకట్టి ఓటు వేయించుకొని ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గిరిధర్‌రెడ్డి, మండల నాయకుడు చింతరాజారెడ్డి, జెడ్పీటీసీ ఎ.భారతి, మండల యూత్ కన్వీనర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, స్థానిక నాయకులు రామిరెడ్డి, వేముడు, ఎంపీటీసీ నాగేష్, ఖలీల్, శేఖర్, ఓబులేసు, బి.సత్యనారాయణరెడ్డి, పెద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యత్యాసాన్ని గమనించండి

చంద్రబాబు పాలనకు, సీఎం జగనన్న పాలనకు వ్యత్యాసం గమనించి ఓటు వేయాలని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. ఆయన ముచ్చుమర్రి, తిమ్మాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉందని చెప్పుకొంటున్న చంద్రబాబు పేదలకు మేలు చేసే ఒక్క పథకం కూడా ప్రవేశ పెట్టలేదన్నారు. కార్యక్రమయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

ముద్దనూరు : ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి కోరారు. మండలంలోని ఉప్పలూరు గ్రామంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన అట్ల చిన్న వెంకటసుబ్బారెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ ప్రచారంలో రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మి, విశ్వనాథరెడ్డి, సంజీవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సిద్ధు, దస్తగిరి, బాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి ప్రచారం

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణం 1, 2వ వార్డులలోని ప్రకాశ్‌నగర్ కాలనీ, చాపలబజార్, వినాయకనగర్, మెయిన్ బజార్‌లో ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వర్రా చంద్రకళ, 1వ వార్డు కౌన్సిలర్ ప్రశాంత్, పార్టీ నాయకులు ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వర్రా డెవిడ్, దండే రవిప్రకాశ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ఎర్రగుంట్ల : ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సతీమణి క్రాంతిప్రియారెడ్డి

● మండల పరిధి మాలెపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎర్రగుంట్లకు చెందిన యువత శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ ప్రశాంత్, ఎస్సీ ఎల్ నాయకులు వర్రా డెవిడ్, రఘురాముడు పాల్గొన్నారు.



కొండాపురం : రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి



కొండాపురం : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



ముద్దనూరు : కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రేపు శివపార్వతుల కల్యాణం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మాస శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం అగస్త్యేశ్వరస్వామి, రాజరాజేశ్వరి అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలతోపాటు ప్రత్యేక అలంకరణ, లోకకల్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్రహోమాలు, సాయంత్రం 6 గంటలకు గంగారాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరస్వామి వారి కల్యాణోత్సవం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని కల్యాణోత్సవాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

నేడు చిలంకూరులో ఎమ్మెల్యే ప్రచారం

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎమ్మెల్యే డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి శనివారం తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

వెల్లాలలో వేలం

రాజుపాళెం : వెల్లాలలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వరస్వాముల ఆలయాల్లో టెంకాయ చిప్పల పోగుకు శనివారం వేలం పాట నిర్వహించారు. ఆలయ చైర్మన్ జగదీశ్వరరెడ్డి, పర్యవేక్షణాధికారి ఆర్‌ఆర్ నరసింహ సింగ్, ఈఓ బీవీ నరసయ్య అధ్యక్షతన జరిగిన పాటలో ఆరుగురు పాటాదారులు పాల్గొన్నారు. అందులో వెల్లాల గ్రామానికి చెందిన బి.విజయలక్ష్మి అత్యధికంగా రూ.50,500కు పాడి దక్కించుకున్నారు. ఆమెకు ఏడు నెలల పాటు టెంకాయ చిప్పలను పోగు చేసుకునేందుకు హక్కు ఉంటుందని ఆలయ ఈఓ తెలిపారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ

ప్రొద్దుటూరు : స్థానిక నేతాజీ నగర్‌కు చెందిన దివ్యాంగురాలు మేడా పార్వతమ్మకు ఆంధ్రప్రదేశ్ మదర్ థెరిసా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రెండు నెలలకు సరిపడ నిత్యావసర వస్తువులు అందించారు. సేవా సమితి అధ్యక్షుడు షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ దాతలు వల్లంశెట్టి సురేష్, త్రివేణిల సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న పార్వతమ్మకు నిత్యావసర వస్తువులు అందించినట్లు చెప్పారు.

జగనన్న ప్రభుత్వానికి సహకరించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



సమావేశంలో పాల్గొన్న పాస్టర్లు

ప్రొద్దుటూరు : నియోజకవర్గ పరిధిలోని పాస్టర్లందరూ జగనన్న ప్రభుత్వానికి సహకరించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి కోరారు. స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఫంక్షన్ హాల్‌లో శనివారం ఉదయం ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాల పరిధిలోని ఆయా చర్చిలకు సంబంధించిన పాస్టర్లు, సంఘ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మీకందరికీ మేలు చేసిందన్నారు. ఆ విషయాన్ని గుర్తు పెట్టుకుని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అనేక గ్రామాల్లో తాను చర్చిల నిర్మాణంతోపాటు సంఘ సభ్యులకు తనకు చేతనైన సాయం అందించానన్నారు. తనకు కులమతాల పట్టింపు లేదని, పేదరికంలో ఉన్న వారికి సేవ చేయడమే తెలుసునన్నారు.

జగన్ అంటే నిజం... బాబు అంటే అబద్ధం

జగన్ అంటే నిజం.. బాబు అంటే అబద్ధమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. తనతోపాటు మా పార్టీ జెండా ద్వారా మేలు జరిగిందని భావిస్తేనే తనకు ఓట్లు వేయాలని ఆయన కోరారు. స్థానిక దేవాంగ కల్యాణ మండపంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలతోపాటు సంక్షేమ పథకాలను అందించి తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందించానన్నారు. తనను ఎదుర్కోలేని టీడీపీ నేతలు వ్యక్తిగత విమర్శలకు సిద్ధమయ్యారన్నారు. ఏ నాయకుడైనా తాను చేసిందేమిటో చెప్పి ప్రజలకు ఓట్లు అడగాలని టీడీపీ నేతలు అందుకు భిన్నంగా తనపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. జగనన్న పాలనలో నియోజకవర్గానికి రూ.1700 కోట్లు సంక్షేమ పథకాల రూపంలో అందిందన్నారు. ప్రజలందరికీ తాగునీటిని అందించామని, ఇదొక్కటి తనకు ఓటు వేయడానికి సరిపోదా అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, కౌన్సిలర్లు పోసా వరలక్ష్మి, భూమిరెడ్డి శశీధర్‌రెడ్డి, పి.బాలాజీ, 33వ వార్డు ఇన్‌చార్జి అగ్గారపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గడపగడపకు మేలు చేసింది

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని గడపగడపకు మేలు చేసిందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని శంకరాపురం గ్రామంలో ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతోపాటు ఆయన సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందని, రైతు భరోసా ఇస్తోందన్నారు. చంద్రబాబు గతంలో చెప్పిన హామీలను అమలు చేయలేదని, ఇప్పుడు కూడా ఆ హామీలను నమ్మ వద్దన్నారు. ప్రచారంలో గ్రామ నాయకులు కల్లూరు నాగమునిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎత్తపు సాంబశివారెడ్డి, బోడెల మల్లికార్జునరెడ్డి, వంశీ, చైతన్య, రామలింగారెడ్డి, బోడెల సుధాకర్ లింగారెడ్డి, కొవ్వూరు సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి విజయభాస్కర్‌రెడ్డి, రమేష్, అంజి, కొత్తపేట జయరామిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బండి ఆత్మకూరు సుధాకర్‌రెడ్డి, కొత్తపేట సూర్యనారాయణరెడ్డి, మండెద్దుల శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయండి

త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. మండల పరిధిలోని సోములవారిపల్లె గ్రామ పంచాయతీ నాగేంద్ర నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, సర్పంచ్ ప్రశాంతి, ఉపసర్పంచ్ మార్తల కృష్ణారెడ్డి, ఎంపీటీసీ బోస్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాతకోట బలరామిరెడ్డి, వెంకటేష్ తదితరలు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న కౌన్సిలర్ మునివంశీధర్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి

స్థానిక 28 వార్డు కౌన్సిలర్ పాతకోట మునివంశీధర్‌రెడ్డి తమ వార్డులో ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసారెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని కోరారు.

జయలింగారెడ్డికి పార్టీ మారడం పరిపాటి అయింది

● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : నిన్నటి వరకు వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ఇంటింటికి ప్రచారం చేసిన 17వ వార్డు కౌన్సిలర్ చింతకుంట సరిత జయలింగారెడ్డి నేడు టీడీపీలోకి వెళ్లడం విచిత్రంగా ఉందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఇప్పుడు ఆయన మళ్లీ ఇంటింటికీ వెళ్లి టీడీపీకి ఓటు వేయాలని ఏవిధంగా ప్రజలను కోరుతారని ప్రశ్నించారు. వార్డు ప్రజలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల నాయకుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శనివారం నడింపల్లె సమితి ఆఫీసు వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జయలింగారెడ్డి గతంలో కూడా తమ పార్టీ బీఫారంపై గెలిచిన అనసూయను టీడీపీలోకి తీసుకెళ్లారని, ఎన్నికల సమయంలో మళ్లీ మా పార్టీలోకి వచ్చారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా గడిచిన మున్సిపల్ ఎన్నికల్లో చింతకుంట సరితారెడ్డి కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారన్నారు. నిన్నటి వరకు మా పార్టీకి ఓట్లు వేయాలని ప్రచారం చేసిన జయలింగారెడ్డి రాత్రికి రాత్రే టీడీపీలోకి వెళ్లారన్నారు. మా పార్టీపై గౌరవం లేనప్పుడు, మేము నచ్చనప్పుడు ఎందుకు రెండోమారు పార్టీలోకి వచ్చారని ప్రశ్నించారు. ఆయన చెప్పినంత మాత్రాన ప్రజలంతా ఆయన మాట వినే పరిస్థితి ఉండదని తెలిపారు. ఆయన చెప్పినట్టు వినడానికి ప్రజలు బానిసలు కాదన్నారు. కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీని వీడారని తెలిపారు. తాము మున్సిపల్ కౌన్సిల్‌లో ఎంతో సహకరించి వార్డు అభివృద్ధికి కృషి చేశామన్నారు. వార్డులో వైఎస్సార్‌సీపీకి కార్యకర్తలకు కొదవ లేదని, నేటి కార్యకర్తలే రేపటి నాయకులు అవుతారన్నారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంకు డైరెక్టర్ శశిధర్‌రెడ్డి, కింగ్‌బాషా, నగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, చాంద్ బాషా, వేంపల్లి అరవిందరెడ్డి, శివయ్య, శ్రీకాంత్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1
(For Candidate to publish in news papers, TV)

Declaration about Criminal Cases

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No : 536/2011 (public interest foundation and Ors Vs Union of India & Anr.)

Name and Address of the candidate : **RACHAMALLU SIVA PRASAD REDDY,** Door No.28/391, RAMESWARAM, PRODDATUR, YSR KADAPA DISTRICT, Pin code- 516 360 Andhra Pradesh
Name of the Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
Name of the Election : **GENERAL ELECTION -2024.**
Name of the Constituency : **132 - PRODDATUR**

SL. No	Pending Criminal Cases			Details about the cases of conviction for criminal offences	
	Name of the Court	Case No. and Status of the cases	Section(s) of Acts Concerned and brief description of offence(s)	Name of the court & Date (s) of order (s)	Description of offences and punishment imposed
1	Spl. Court for the Trial of Criminal Cases relating to Elected M.Ps and M.L.As for the state of A.P.,	CC No. 17/2020 for Trial	U/S 341, 188 of I.P.C., On 25-05-2018 the contesting candidate along with 27 of his followers held dharna by sitting on Korrapadu Road, near Old Bus-stand, Proddatur got demolishing old; bus-stand building and two municipal shops and construction of new buildings in the same place to start Anna Canteen thereby caused obstruction for the free flow of vehicular traffic and movement general public and thereby violated the prohibitory orders under Section 30 of A.P. Police Act.	Not Applicable	Not Applicable
2	1st Addl. Judicial Magistrate of First Class, Proddatur.	FIR.No. 12/2024 Under Investigation	U/S 188 r/w 34 of I.P.C., On 05-04-2024 the contesting candidate with other persons conducted election campaign with sticker (bottu), Woman voters without prior permission from the Returning Officer, the Proddatur Assembly Constituency, violating model code of conduct of the General Election-2024.	Not Applicable	Not Applicable
3	1st Addl. Judicial Magistrate of First Class, Proddatur.	Crime No. 15/2024 Under Investigation	u/s 353, 506 of I.P.C., On 11-01-2024 the contesting candidate went to S.E.B. Police Station raised hue and cries stating that wherein the C.I., and how dare he is to file a case against his person Pullaiah, who seized liquor bottles and obstructed legitimate duties of the complainant who as discharged his duties the accused abused in filthy language.	Not Applicable	Not Applicable
4	Crime No.84/2024 of 1st Addl. Judicial Magistrate of First Class, Proddatur.	Crime No.84/2024, Under Investigation.	u/s 448, 506 r/w 34 of I.P.C., On 19-02-2024 the contesting candidate along with his followers went to the house of the complainant as the part of campaign the coming elections and enter into her house, though the complainant reply her husband was not present in their house requested him to come later. But he trespass into the house and bolted the gate, the candidate warned her and her husband in the event of joining another party they may resign to YSRCP with high tone and returned with dire consequences.	Not Applicable	Not Applicable
5	1st Addl. Judicial Magistrate of First Class, Proddatur.	Crime No. 109/2024. Under Investigation	U/S 188 of I.P.C., On 19.03.2024 at 38th election ward proddatur town in which the accused A1 Palla Suresh, A2 Palla Rama Devi, 38th ward Counsilor taken election camping with out obtaining prayer permission for the authorities and there by violated the model code conduct. On that Smt.K.Hymavathi, CDPO and Flying Team-1 proddatur urban larged return compliant on 20.03.2024. A1 and A2 were served notice U/s. 41A CRPC and on 28.03.2024. A3 Sri.Rachamallu Siva Prasad Reddy is the contesting MLA candidate also served U/s.41A CRPC.	Not Applicable	Not Applicable

క్లుప్తంగా

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

మైదుకూరు : నియోజకవర్గానికి సంబంధించి ఆది, సోమవారాల్లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ఆదివారం పీఓ, ఏపీఓలు, ఓపీఓలు, మొత్తం 1,355 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆర్‌ఓ పేర్కొన్నారు. 6వ తేదీ సోమవారం సెక్టార్ అధికారులు, రూట్ అధికారులు, ఆఫీసు సిబ్బంది, ఏఎల్ఎంటీఎస్, బీఎల్ఓలు, పోలీసు సిబ్బంది, అవసర, అత్యవసర సిబ్బందితో పాటు, హోం ఓటింగ్ ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారు మొత్తం 1,219 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు వివరించారు.

ఏర్పాట్లు పూర్తి

బద్వేలు అర్బన్ : బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆకుల వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 2,250 మంది పోస్టల్ బ్యాలెట్ దారులు ఆదివారం ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు.

చంద్రబాబు హామీలను ప్రజలు నమ్మరు

ఖాజీపేట : ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చే హామీలను నమ్మరని, ఆయన ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని ఏపీఎస్ ఆర్టీసీ కడప జోన్ మాజీ అధ్యక్షుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. దుంపలగట్టులో విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై అసత్య ప్రచారాలు చేయడం దారుణమన్నారు. ఈ ఎన్నికల్లో అవినాష్‌రెడ్డి మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి అలవాటైతే.. ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు అలవాటని విమర్శించారు. ప్రజలకు మంచి చేసిన సీఎం జగన్‌ను తిరిగి గెలిపించాలన్నారు. కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, రెడ్యం నాగేశ్వర్‌రెడ్డి, ఇండ్ల వెంకట్‌రెడ్డి, మున్నెల్లి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠం..
అభివృద్ధితో మారిన చిత్రపటం

- కాలజ్ఞాని నడియాడిన నేలలో అభివృద్ధి
- ఆధునిక సౌకర్యాలతో ప్రభుత్వాసుపత్రులు
- రైతన్నకు భరోసాగా ఆర్బీకే కేంద్రాలు
- నాడు-నేడు కింద పాఠశాలలకు మహర్దశ



బ్రహ్మంగారిమఠం



బి.మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

బ్రహ్మంగారిమఠం: కాలజ్ఞాన ప్రబోధకుడు శ్రీపోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి నడియాడిన బ్రహ్మంగారిమఠం మండలం అన్ని రంగాల్లో అభివృద్ధిలో పరుగులు తీసింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో బ్రహ్మసాగర్ ఆనకట్టకు గండి పడడంతో రూ. 50 కోట్లు నిధులు విడుదల చేసి డయాఫ్రంవాల్ పనులు పూర్తి చేశారు. తాగు, సాగు నీటికి అవస్థలు పడ్డ మండలం ఈ ఐదేళ్లలో సుభిక్షంగా ఉంది. ఇన్నాళ్లు నష్టాలతో కన్నీటి సాగు చేస్తున్న అన్నదాతను ఆర్బీకే ఆదుకుంది. ఆధునిక సౌకర్యాలతో కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా పల్లె బడులు నిలబడ్డాయి. ఈ ఐదేళ్లలో నాడు-నేడు పేరుతో వైద్య రంగాన్ని బలోపేతం చేశారు. అన్ని రంగాలను వందల కోట్లతో అభివృద్ధి చేశారు. పట్టణం, పల్లె అనే తేడా లేకుండా అన్ని ప్రాంతాలు సుభిక్షంగా ఉన్నాయి.

పుణ్యక్షేత్రంపై ప్రత్యేక శ్రద్ధ

పుణ్యక్షేత్రమైన బి. మఠంను దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బ్రహ్మంగారి మఠం పరిధిలోని అన్ని ఆలయాలను రూ.10 కోట్ల నిధులతో అభివృద్ధి చేశారు. పోలేరమ్మగుడి, వీరబ్రహ్మేంద్రస్వామి నివాసం, స్వామి సజీవ సమాధి ప్రాంగణం, విద్యుత్‌దీపాలు, కాటేజీను నిర్మించారు. బి.మఠం నాలుగు రోడ్ల కూడలిని రూ.57 లక్షల్లో తీర్చిదిద్దారు. పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి నివాసం ఉన్న వీధిలో రూ.13 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించారు.

బద్వేల్- బి.మఠం రోడ్డుకు మోక్షం

బద్వేల్‌కు వెళ్లే రోడ్లుకు మోక్షం వచ్చింది. దాదాపు రూ.1.50 కోట్ల నిధులతో చౌదరవారిపల్లె నుంచి పోలేరమ్మగుడి వరకు సింగల్‌రోడ్డు, పోలేరమ్మ గుడి నుంచి బి.మఠం వరకు డబుల్‌రోడ్డు వేయడంతో ఇక్కడ ప్రజలతోపాటు భక్తులకు ఇక్కట్లు తప్పాయి. మండలంలోని గొడ్లవీడు పచాయతీ పీసీపల్లె గ్రామంలో వర్షాలు వస్తే రోడ్డుపై నీరు నిలవడంతో ద్విచక్రవాహనదారులు ఇబ్బందులు పడేవారు. అయితే రూ.47 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించారు. గొడ్లవీడులో గ్రామ సచివాలయంతో పాటు, ఆర్బీకే, హెల్త్‌క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేశారు.

ఆధునిక ఆరోగ్యకేంద్రాలు: మండల కేంద్రంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేందుకు రూ.1.95 కోట్లతో ఆస్పత్రిని నిర్మించారు. అలాగే అన్ని వసతులు కల్పించారు. నాణ్యమైన వైద్యం అందడంతో రోగుల సంఖ్య కూడా పెరిగింది. పలు గురాళ్లపల్లెలో రూ. 40 లక్షలతో నాడు-నేడు పథకం ద్వారా హెల్త్ సెంటర్ ఏర్పాటు చేశారు. మండలంలో కోట్లాది రూపాయలు ఖర్చుచేసి 14 హెల్త్ క్లీనిక్ ఏర్పాటు చేశారు. ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యం అందుతోంది. ఇలా అన్ని రంగాల్లో పట్టణాలు, పల్లెల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

రూపురేఖలు మారిన పాఠశాలలు

మండలంలో 11 గ్రామ పంచాయతీలో కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నాడు- నేడు కింద 47 ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను అభివృద్ధి చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సర్కార్ బడులు నిలబడ్డాయి.

14 గ్రామ సచివాలయాలు: మండలంలో 11 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఒక్క గ్రామ సచివాలయానికి రూ 40లక్షలు ఖర్చుచేసి 14 సచివాలయాలు నిర్మించింది. 14 ఆర్బీకే కేంద్రాలను, నిర్మించారు.



డి.నేలటూరు గ్రామ సచివాలయం



గొడ్లవీడు ఆర్బీకే



కందిమల్లాయపల్లె జెడ్పీ హైస్కూల్

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

పోరుమామిళ్ల: పట్టణానికి చెందిన టీడీపీ, కాంగ్రెస్ నాయకులు శనివారం నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పన్నెకట్ల బాషా, హుసేన్‌బాషా, నంద్యాల మహబూబ్‌బాష, హబీబుల్లా, షాకీర్, అయూబ్, ఫిరోజ్, షేక్ మహబూబ్‌బాషా, ఇస్మాయిల్‌తోపాటు పలువురికి కండువాలు కప్పి విశ్వనాథరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. మళ్లీ మన ప్రభుత్వమే వస్తుందని, అందరికీ మేలు జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ అల్లా, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవికుమార్ పాల్గొన్నారు.

గోపవరం : మండలంలోని రాచాయపేట పంచాయతీ వడ్డెఅగ్రహారంలో మాజీ జెడ్పీటీసీ రమణయ్య అనుచరులు శనివారం మాజీ సర్పంచ్ టి.వెంకటసుబ్బయ్య (జగన్) ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



వైఎస్సార్‌సీపీలోకి చేరిన వారితో విశ్వనాథరెడ్డి

వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుండటంతో తాము ఆకర్షితులమై టీడీపీ నుండి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక నాయకులు రవిచంద్రారెడ్డి, సాంబశివారెడ్డి, శివారెడ్డి, హరికృష్ణారెడ్డి, ఎన్.సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేశాం



దువ్వూరు : చింతకుంట గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని, ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. శనివారం మండలంలోని అంబేడ్కర్ నగర్, సి.బయనపల్లె, చింతకుంట గ్రామాల్లో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డితో కలసి చింతకుంట సర్పంచ్ కోగటం వీరారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను మహారాణులను చేయాలనే ఉద్దేశంతో వారి కోసం జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత లాంటి పథకాలను ప్రవేశపెట్టి కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ మేరువ కృష్ణయ్య, చింతకుంట ఎంపీటీసీలు ప్రతాప్‌రెడ్డి, ఖాదర్‌బాషా, మండల కోఆప్షన్ మెంబర్ ఖాదర్ బాషా, లోమడ శేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అంగడి అబ్దుల్ రహిమాన్, లింగేశ్వర్‌రెడ్డి, పుత్తా సుబ్బారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

మైదుకూరు : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్ సీపీని గెలిపించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోడళ్లు శెట్టిపల్లె కవితారెడ్డి, శెట్టిపల్లె విష్ణు ప్రియారెడ్డి శనివారం మైదుకూరులో ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, భరత్ కుమార్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సుబ్బయ్య, కౌన్సిలర్లు వెంకటసుబ్బన్న, రమణి పాల్గొన్నారు.



మైదుకూరు: ఇంటింటి ప్రచారం చేస్తున్న శెట్టిపల్లె కవితారెడ్డి, శెట్టిపల్లె విష్ణు ప్రియారెడ్డి

ఖాజీపేట :ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి ఎమ్మెల్యే అభ్యర్థిగా రఘురామిరెడ్డిని గెలిపించాలని ఆయన సోదరుడు శెట్టిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఖాజీపేట మండలంలో తవ్వారిపల్లెలో ఎమ్మెల్యే కుమారుడు శెట్టిపల్లి అశోక్‌రెడ్డి, తుడుమలదిన్నెలో శెట్టిపల్లి చంద్రశేఖర్‌రెడ్డి ప్రచారం చేశారు.ఏపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీపీ అబుబకర్ సిద్దిక్, అచ్చుకట్ల కరీముల్లా, రాఘవ రెడ్డి, సర్పంచ్ కృష్ణారెడ్డి అమరేశ్వర్‌రెడ్డి, డీఎల్ శ్రీనివాసులరెడ్డి, రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

తలుపుతట్టి సంక్షేమ పథకాలు అందించాం



బద్వేలు అర్బన్ : మడకలవారిపల్లెలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



పోరుమామిళ్ల: ప్రచారం చేస్తున్న గోవిందరెడ్డి, నాయకులు

బద్వేలు అర్బన్ : అర్హులైన ప్రతిఒక్కరి ఇంటి తలుపుతట్టి సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ కొనియాడారు. సంక్షేమ పథకాలు యథావిధిగా కొనసాగాలంటే జగనన్నను మరోసారి గెలిపించాలని కోరారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులోని మడకలవారిపల్లె ఎస్సీకాలనీ, 11వ వార్డులోని గట్టుపల్లె పునరావాసకాలనీ, ఏఎంఎల్‌నగర్‌లో, 21వ వార్డులోని తెలుగుగంగకాలనీ, గాంధీనగర్‌లో ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేసి పేదల సంక్షేమానికి పాటుపడుతున్నారని ప్రశంసించారు. చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, ఓబుల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, చెన్నయ్య, పల్లెసుబ్బారెడ్డి, రమణారెడ్డి, సుబ్బరాజు, సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటేయండి

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని తిప్పనపల్లె పంచాయతీలోని వెంకటశెట్టిపల్లె, తిప్పనపల్లె, తిప్పనపల్లె ఎస్సీకాలనీ, తెలగాపురం గ్రామాల్లో ప్రజాదీవెన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారాన్ని దక్కించుకోవాలని ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇస్తూ ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాశ్రీరాములు, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శశిధర్‌రెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గురివిరెడ్డి, శేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కుప్పాల రమణ, శివారెడ్డి, రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

పోరుమామిళ్ల: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, అభివృద్ధి జరగాలన్నా మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా రావాలని ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి పేర్కొన్నారు. శనివారం దమ్మన్నపల్లెలో ప్రజాదీవన, ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో గోవింద రెడ్డి మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పీఆర్ ఆర్డీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, వైస్ ఎంపీపీ సీఎం బాషా, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, ఎంపీటీసీలు ఇస్సాక్, గురప్ప, వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, నాయకులు శివయ్య, తోట ప్రసాద్, గంగయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు.

జగనన్న మాట తప్పరు.. మడమ తిప్పరు

జగనన్న మాట తప్పరు.. మడమ తిప్పరని నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి కొనియాడారు. చంద్రబాబు హామీలను నమ్మవద్దని సూచించారు. శనివారం పోరుమామిళ్ల ఉద్దికట్టవీధి, సుంకేసులపల్లెలో ఆయన ప్రచారం చేశారు. మాజీ సర్పంచ్ భూతప్ప పాల్గొన్నారు.

కాశినాయన : ఈ ఎన్నికల్లో కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్అవినాష్‌రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధ గెలిపించాలని వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసానిఆదిత్యరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని సావిశెట్టిపల్లె, పాలగిరి, పగడాలపల్లె, పిట్టిగుంట, ఓబుళాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జేసీఎస్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, రంపాడు సర్పంచ్ జయమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణారెడ్డి, నాగసుబ్బారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, పంగాగురివిరెడ్డి, బాషా పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

బద్వేలు పట్టణంలోని 6వ వార్డులోని దర్గావీధిలో పింఛన్ కోసం వెళ్లి వడదెబ్బతో మృతిచెందిన షేక్‌మెహరూన్‌బీ మృతదేహానికి శనివారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ నివాళులర్పించారు. 7వ వార్డులోని అమ్మవారిశాలవీధిలో పింఛన్ కోసం వెళ్లి మృతిచెందిన వల్లం కొండురామయ్య మృతదేహానికి కూడా ఎమ్మెల్యే నివాళులర్పించారు. నాయకులు బంగారుశీనయ్య, వైవీయూ పాలకమండలి సభ్యులు కె.సి.సుబ్బారావు, 7వ వార్డు ఇన్‌చార్జి రమేష్‌బాబు పాల్గొన్నారు.

గోపవరం : మండలంలోని టీ.సండ్రపల్లె, రాచాయపేట గ్రామ పంచాయతీల పరిధిలోని పోలిరెడ్డిపేట, యల్లారెడ్డిపేట, వడ్డెఅగ్రహారంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కె.రమణారెడ్డి ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, మల్లెంకొండ చైర్మన్ గోవిందరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థిక భరోసా

కలసపాడు : సీఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పాలన సాగిస్తూ అమలు చేసిన సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు ఆర్థిక భరోసా లభించిందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరువిశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని చెన్నుపల్లె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పథకాల ద్వారా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలను ఆదుకున్నారని తెలిపారు. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు ఓబయ్య, కాంట్రాక్టర్ పోకల మల్లికార్జునరెడ్డి, చెన్నుపల్లె సర్పంచ్ నవీన్ కుమార్, మాజీ సర్పంచ్ బోడెద్దుల బాలఅంకిరెడ్డి, ప్రభంజన్‌కుమార్ పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న దేవసాని ఆదిత్యరెడ్డి

ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

బద్వేలు అర్బన్ : త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే పోలీసుల లక్ష్యమని అర్బన్ సీఐ యుగంధర్ పేర్కొన్నారు.

ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలైన రామాంజనేయనగర్, తెలుగుగంగకాలనీ, సుమిత్రానగర్‌లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ, ఏఆర్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పోరుమామిళ్ల: రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ మల్లికార్జునరెడ్డి సూచించారు. శనివారం పోరుమామిళ్లలోని శ్రీరాంనగర్, బెస్తవీధుల్లో ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు పుట్‌మార్చ్ నిర్వహించారు.

మైదుకూరు : మైదుకూరు మండలం జాండ్లవరంలో శనివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాలతో ఈ కవాతు నిర్వహించినట్లు అర్బన్ సీఐ ఏపీ మస్తాన్ తెలిపారు. సమస్యాత్మక గ్రామమైన జాండ్లవరంలో ఏపీఎస్పీ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని సీఐ తెలిపారు. అర్బన్ ఎస్ఐ గణ మద్దిలేటి, సిబ్బంది పాల్గొన్నారు.